# అనుకున్న దొకటి

టి.జ్ఞాన ప్రసూన



తూరుపు రేకలారుతున్నాయి. బంతిపూలు సంతోషంగా తలలూపుతూ పిల్లగాలులకి స్వాగతం పలుకుతున్నాయి. గంగమ్మగారు హడావుడిగా వరండాలోకొచ్చి-

"తిరపతీ! నువ్వెళ్ళి త్వరగా పాలు పితికి పట్టుకురారా! నరిసిగా నువ్వు సావిడి ఊడ్చి పడమటి గదిలో గోడకున్న కుర్చీలు రెండు తెచ్చి సావిట్లో వెయ్యి. షావుకారు కొట్టుకు వెళ్ళి మంచి వక్కలు జీడిపప్పు పట్టుకురా! వస్తూ వస్తూ భారతమ్మతో మంచున్న పళాన రమ్మనమన్నాని చెప్పు. ఏం వినపడిందా! ఏం చెయ్యాలో ఏం చెప్పాలో అర్థం అయిందా!

"అలాగేనమ్మగారూ" అన్నాడు నరిసి."

వీధి వాకిట్లో ముగ్గువేసి ముగ్గు బుట్ట కిటికీలో పెట్టి చీపురు గాదె పక్కన పెట్టి- అక్కడున్న పలుపుతాడు. పార సందులో పెట్టి సావిట్లోకి వచ్చింద గంగమ్మగారు.

నరిసి ఈటి చీపురుతో చిరబరా సావిడి ఊడుస్తు న్నాడు.

"పెద్దబల్ల మీద తివాసీ దులిపావట్రా! అయ్యగారి ఫోటో పక్కన బూజు ఎలా వేలాడుతోందో చూడు- భోషాణం కింద వంచి ఓ చీపురు వెయ్యి" అంది గంగమ్మగారు.

"తివాసీ దులపాలా అమ్మగారూ? అన్నాడు నరిసి బేలగా. ఒక్క రవ్వ ఒళ్ళు అలిసే పని చెపుతే వెయ్యిరూపాయిలు పోయినట్టు మొఖంపెడతాడు నరిసి.

"మరి! అవుమలే! ఎలా వున్న దుమ్ము అలా వుంచితే వచ్చే వాళ్ళు శుభ్రమైన బట్టలు వేసుకు వస్తారుగా! ఈ దుమ్ము దూగరా కాస్త పట్టించుకు వెళ్తారు. గంధాలు పూసి పన్నీరు చల్లే సావకాశం లేదుగా- నరిసీ ఏనుగంత ఒళ్ళు ఇచ్చాడుగాని నీకు చీమ తల కాయంత బుర్ర ఇయ్యలేదురా- తియ్యి తివాసీ దులుపు త్వరగా అని గంగమ్మగారు గదిలోకి తొంగి చూచింది. గదిలో ఎత్తైన పందిరి మంచం మీద మొగలి పువ్వులా ముడుచుకు పడుకొంది మనుమరాలు స్వర్ణలత. పిచ్చిపిల్ల మళ్ళీ పడుకొందిలా వుంది- ఏం నిద్రో పిలిస్తే పలుకు తుంది. దాని కడుపు నిండా చల్లగా ఉత్తరం చదివి పెట్టింది అంతే చాలు. ఇదేం పోస్టో! రాత్రి ఏడుగంటలకి వస్తుంది. తెల్లవారు ఝూమున గొడ్డకి గడ్డివేయడానికి వెడితే మసక వెన్నెల్లో తెల్లగా కార్డు- తీరా తెచ్చి పిల్లదాని చేత చదివిస్తే ఇదీ కబురు. ఉత్తరం ఏమిటే చదవవే అంటే ప్రతి వాళ్ళు నీకు గం.భా.స. అని వ్రాస్తారేమే అంటుంది. గం.భా.స. అంటే అర్థం ఏమిటో చెప్పవే అంటుంది. అయినా పై వారం పెళ్ళి చూపులకి వస్తానన్న వాళ్ళు ఇప్పుడే రావడం ఏమిటో? పిల్లకి కల్యాణ

## సమాచారమ్

### ఎంకి పాటల పండుగ

ఏలూరులోని సాహిత్యాభిమానులు, సంగీతాభిమానులు ఏటేటా ప్రతి యేట హృదయపూర్వకా ఏని ప్రైమరుంచిన నండూరి సుబ్బారావుగారి ఎంకి పాటల ప్రచారం జరపాలనే కార్యక్రమంలో భాగంగా ఔత్సాహికులైన గాయనీ గాయకులకు ఎంకి పాటల పోటీని నిర్వహించాలని నిర్ణయించారు. ప్రథమ బహుమతి రూ.500/- ద్వితీయ బహుమతి రూ.300/-గా నిర్ణయించిన ఈ పోటీలో పాల్గొన్నవారికి వాద్య సహకారం సమకూర్చబడుతుంది. భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటుచేస్తారు. కార్యవర్గం నిర్ణయించిన పాటలను సూచించిన బాణీలోనే పాడాలి.

ఆనాటి కార్యక్రమంలో మరో అంశంగా కవి పండిత గోష్ఠి జరుగుతుంది. స్థానిక కళాకారులు ఎంకి పాటలకు నృత్య ప్రదర్శన చేస్తారు. చివరి అంశంగా నిష్ణాతులైన గాయనీ గాయకులు ఎంకి పాటలతో వీనుల విందు చేస్తారు. వివరాలకు కన్వీనర్, ఎంకి పాటల పండుగ, "అన్నపూర్ణ", అశోక్ నగర్, ఏలూరు 534 002ను సంప్రదించవచ్చు.

### కవితా సమితి వజ్రోత్సవాలు

1926 లో పురిపండా, శ్రీ శ్రీ, వడ్డాది సీతారామాంజనేయ కవి స్థాపించిన 'కవితా సమితి' సాహితీ సంస్థ వజ్రోత్సవాలు అనకాపల్లిలోని శారదా గ్రంథాలయంలో రెండు రోజులు జరిగాయి.

తొలి రోజున శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యచే డా.నా. శాస్త్రి ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం, "మాదేపల్లి రామచంద్రశాస్త్రి కవితా సమీక్ష" ఆవిష్కరణ, వారి లాం, కావ్యాలకు సత్కారం జరిగాయి. మర్నాడు కళింగాంధ్ర చరిత్ర, సాహితీ సదస్సులలో శ్రీ తల్లాప్రగడ సత్యనారాయణమూర్తి, శ్రీ పోలాప్రగడ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. 'ఫ్లాష్' 'కార్టూన్ కవితలు' ఆవిష్కరణ, కవి సమ్మేళనం, శ్రీ ఆ.వి. శర్మ ప్రసంగంతో ఉత్సవాలు ముగిశాయి.

### అభినయ ఆర్టిస్ట్ అకాడమీ కోచింగ్ సెంటర్స్

జనవరి 1వ తేదీ సాయంత్రం విజయవాడ మనోరమ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో అభినయ ఆర్టిస్ట్ అకాడమీ కోచింగ్ సెంటర్స్‌కు (విజయవాడ, గుంటూరు కేంద్రాలకు) శ్రీ ఈడ్పుగంటి లక్ష్మణరావు అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ తుర్లపాటి కుటుంబరావు, ఉపన్యాసకులుగా శ్రీ వెంపరాల గోపాలకృష్ణ, శ్రీ వినాయకశర్మ, శ్రీ మదన గ్యాబ్రియెల్, అకాడమీ అధ్యక్షులు శ్రీ వల్లభనేని జనార్దనరావు నాటి సభలో పాల్గొన్నారు. ఔత్సాహిక నటీనటుల కోసం ఈ అకాడమీని స్థాపించిన జనార్దనరావుగారిని పలువురు ప్రముఖులు అభినందించారు.

ఘడియ వస్తే ఎవరాపగలరు. ఈ కాలం పిల్లలికి హడావుడి ఎక్కువ. ఇవాళ చేసేపని నెలరోజుల తరవాత చేస్తాం అంటారు. రేపు చేసే పని ఇవాళ ఇప్పుడే చేస్తాం అంటారు అనుకొంటూ వంటింట్లోకి వెళ్ళింది గంగమ్మగారు.

రోజూ ఈ పాటికి నిశ్శబ్దంగా జపమాల తిప్పుకొంటూ వుండేది గంగమ్మగారు. ఇవాళ ఈ గందరగోళానికి కారణం మనుమరాల్ని చూడడానికి పెళ్ళివారు వస్తున్నామని కబురు రావడమే! గంగమ్మగారి కొడుకు కోడలు పట్నంలో వుంటారు. పడుచు తనపు పొంగులో కోడలు పసిపిల్ల పోషణ సరిగా చేయదేమో అని పసికూనగానే స్వర్ణలతని దగ్గర తీసి పెంచుతోంది గంగమ్మగారు. "అసలు కంటే వడ్డీ ముద్దు" అంటారు అదో- పసిపిల్లలపై మమకారమో తెలియదుకాని లేని ఓపిక తెచ్చుకొని నిజంగా బంగారు తీగలాగా పెంచింది గంగమ్మగారు. స్వర్ణలత సొంతంగా జడవేసుకోకూడదు, మీగడ పెరుగుతో మూడు పూట్ల భోజనం చేయాలి. చదువుకు స్కూలుకి తప్ప మరెక్కడికీ వెళ్ళకూడదు.

నలుగు లేకుండా నీళ్ళు పోసుకోకూడదు. వారం వారం తలంటి పోసుకోవాలి. బంగారు పంజరంలాంటి బామ్మ హృదయంలో చిలకలా రెక్కలార్చుకొంటూ పెరిగింది స్వర్ణ. పసితనం నుంచి ముసలితనం దాకా మనిషి లాలన కోరుకుంటారు కదా! ఆ లాలనకి ప్రేమ తోడయితే స్వర్గం మరపిస్తుంది. అంచేతనే కాబోలు స్వర్ణ పెద్దయాక కూడా తలిదండ్రుల దగ్గరకు వెళతాననలేదు. బెంగపుట్టినపుడు వాళ్ళే వచ్చి వారం పది రోజులు వుండి పిల్ల అణుకువ, ఆరోగ్యం చూసి మురిసికొని వెళ్తాండే వారు. ఇంత కంటే బాగా మనం కూడా పెంచలేం అనుకొనేవారు. స్వర్ణ హైస్కూలు చదువు పూర్తి చేసింది. యుక్త వయస్కురాలైంది. గంగమ్మగారు వాళ్ళతో వీళ్ళతో "నా మనుమరాలికి పెళ్ళి చేద్దామను కొంటున్నాన్రా!" అంటూ వుంటే రెండు మూడు పెళ్ళి సంబంధాలు వచ్చాయి. గంగమ్మగారి చేలు విడిచిన మేనమామ కూతురు భారతి కూడా ఈ వూళ్ళోనే వుంది. భారతి సలహా సంప్రదింపులేందే గంగమ్మగారు ఏ పనీ చేయదు. ఏ పెళ్ళి కొడుకున్నాయినా పిల్ల నచ్చితే అప్పుడు కొడుకుకు వ్రాసి తతిమ్మా సంగతులు వాళ్ళని మాట్లాడమనవచ్చు అనుకొంటుంది. కాని అందాకా ఏదీ రాలేదు- అసలు ఈవిడకి నచ్చలేదు.

గంగమ్మగారు చింతపండు నీళ్ళలో తడిపి మంచి నీళ్ళ బిందెలకి పట్టిస్తోంది. ఇంతలో స్వర్ణలత లేచివచ్చి గోడకి జారగిల బడి కూర్చుంది.

"లేచావుటే పిచ్చి తల్లీ! నేనే లేపుదామను కొంటు కొంటున్నా!"

"పొద్దున్నే అవన్నీ తోముతున్నావెందుకే బామ్మా!"

"తెల్లవారు ఝామున ఉత్తరం చదివావె అందులో ఏముందే!"

"ఆ! ఏముంది? ఎవరో నీ బావగారి తమ్ముడట వస్తున్నాడని వుంది."

"భడవకానా! ఏం వేళాకోళాలే! పెద్దా చిన్నా లేదు- మా ఆయన వచ్చిపోయినవాడు కదే ఇంకేం వస్తాడే! నీ మొగుడే వస్తాడు."

"ఛీ"

"ఛీ-ఛా! అని ఆ వచ్చిన అబ్బాయిని వంకరిద్దువు గానిలే ముందు పళ్ళు తోముకురా."

"అబ్బ! తోముతాలేవే బామ్మా!"

"తోముతాలే అంటే కాదు- ఇదుగో పెరుగన్నం కలుపుతున్నా. స్నానం చేసి తులసి కోటలో కాసిని నీళ్ళు పోసి అన్నం తిందువుగాని."

"ఇదుగో బామ్మా! మర్యాదగా చెపుతున్నా- పెరుగన్నం పెట్టావంటే నే పారిపోతా!"


"మర్యాదగా పంపడానికేనా ఈ గొడవంతా."

"నువ్వే గొడవ చేస్తున్నావ్."

"సరే! నేనే చేస్తున్నా పళ్ళు తోముకొని పాలయినా తాగుతావా లేదా?"

బామ్మా! పెరుగన్నం పాలు తప్ప ఈ ప్రపంచంలో తినడానికి ఏం లేవా?"

బిందెలు కడిగి గట్టుమీద బోర్లిస్తూ గంగమ్మగారు



చిరునవ్వుతో లేకేం మినపసున్ని వుండలు, లడ్డులూ

"ఆ!ఆ! ఆపు తల్లీ ఆపు" అంది స్వర్ణ.

"లే! త్వరగా తెములు- వాళ్ళు పది గంటలకల్లా వస్తారుట. ఈ పాలుతాగి మీగడ కాస్త మొఖానికి రాసుకో.

"బామ్మా! పెళ్ళి కొడుకుని చూసేటప్పుడు ముఖానికి మీగడ రాసుకోవాలా?"

"కాదే! కాస్త నిగనిగలాడుతావని, చిత్రికపట్టని చెక్క పెడులా వుంటే ఏ పెళ్ళి కొడుకు ఊ అంటాడే!"

"నేను చెక్క పేడునా!"

"కాదమ్మా! మాట వరసకి అంటున్నాలే పద అంది గంగమ్మగారు.

స్వర్ణలత మొఖం కడిగి పాలు తాగి స్నానానికి బయలుదేరింది.

అదేమిటే! అప్పుడే స్నానానికి బయలుదేరావ్! మొఖాన మీగడ ఇగరనీ."

"అన్నీ నువ్వే అంటావ్ — అయితే నేను చెట్లకి నీళ్ళు పోస్తా".

"ఇప్పుడేమిటె తల్లీ! నువ్వా చిగుళ్ళూ, మొగ్గలు చూస్తూ తెములుతావా!"

"తోటపని చేస్తే వ్యాయామం, చల్లగాలి ఆరోగ్యానికి మంచిది అని నువ్వే అంటావుగా—

"మంచి సమయం దొరికిందమ్మా! వాళ్ళు వచ్చే సరికి నువ్వూ కడవ - కొప్పూ బాగుంటుంది.

"అప్పుడే వాస్తవంగా వుంటుంది బామ్మా! కళా పూర్ణోదయంలో సుగాత్రిలాగా.

"వచ్చే పెళ్ళికొడుకు కళాపూర్ణోదయం చదివాడో లేదో ఎవరికి తెలుసు? చదివాడేమో కనుక్కొని ఈ మాటు అలానే వుందువుగానిలే.

సుడిగాలిలా లోపలికి వచ్చిన భారతి నవ్వుతూ



నెల్లూరు టౌన్ హాల్లో ఇటీవల జరిగిన నృత్య పోటీలలో జంట నృత్య విభాగంలో ప్రథమ బహుమతి పొందిన రాధాకృష్ణులు- వై. సుచిత్ర, కోలపల్లి మోహిని

"ఇంకా ఈ మాటు ఏమిటె, ఇన్నిమాట్లు నే తిరగలేను బాబూ! ఈ మాటు "మాటు" వేయడమే! అంది.

"వేద్దువుగాని - ఇద్దరూ కలిసి ఇల్లూ-వాకిలి ఏకం చేయక త్వరగా తెమలండి - ఆ గుమ్మం తెర మార్చి స్వర్ణ కుట్టినది వెయ్యమ్మా!"

భారతి బుగ్గలు నొక్కుకుని "నీ మనుమరాలు ఎంత తెలివైనది అయితే మాత్రం అన్నీ ఇవాళే నేర్చుకోవాలా!"

"మొదటి చూపులోనే మోజు అని వూరికే అన్నారా! మీ యిద్దరితో మాట్లాడుతూ వుంటే పని అయినట్టే" అని లోపలికి వెళ్ళిపోయింది గంగమ్మగారు.

భారతి స్వర్ణలతకి అలంకారం చేసింది. స్వర్ణలత బంగారం మెరిసినట్లు నవ్వుతుంది. తల్లిదండ్రులు పెట్టని సిరి - తలకట్టు తాచుపాములాంటి జడ. తండ్రి రంగు, తల్లి నాజూకుతనం వచ్చాయి. జడ నిండా కనకాంబరాలు పెట్టింది భారతి. అవి కదిలినప్పుడల్లా స్వర్ణలత చెంపలని తాకాలని ప్రయత్నిస్తున్నాయి. ఉప్పాడ జరీ చీరలో పొట్లం కట్టినట్టుగా వుంది స్వర్ణ. భారతి మెటికలు విరిచింది.

పెళ్ళివారు ఇద్దరే వచ్చారు. పెళ్ళికొడుకు, అతని మేనమామ. గంగమ్మగారు తలుపు వెనక నిలబడి సకల మర్యాదలు చేసింది. పిల్లవాడు బి.కాం. చదివాడు. తండ్రి ఇద్దరు చెల్లెళ్ళని, తమ్ముడిని వదిలి సంవత్సరం క్రితమే పరలోకానికి వెళ్ళిపోయాడు. బాధ్యతలు నెత్తిన వున్నా తనకి పెళ్ళి అంటూ ముందుకు రావడానికి కారణం తల్లి అనారోగ్యం. గంగమ్మగారు తలుపుచాటు నుంచి క్షణక్షణం పిల్లవాడి కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి చూస్తోంది. పిల్లవాడి కళ్ళల్లో నిరాశ కనిపించలేదు. పిల్ల నచ్చింది అనుకొంది. నా మనుమరాలు నచ్చక ఏం చేస్తుంది గర్వపడింది గంగమ్మగారు. పెళ్ళివారు సతాయించకుండా ఓ గంటలో వెళ్ళిపోయారు. స్వర్ణ హమ్మయ్య అని ఆభరణాలన్నీ తీసి బామ్మ ఒళ్ళో పోసి కడవ పుచ్చుకొని చెట్లకి నీళ్ళుపోయడానికి పరుగెత్తింది. అప్పుడు భారతి తీరుబడిగా ఫలహారం చేసింది.


"పెళ్ళికొడుకు ఎలా వున్నాడే!" అంది గంగమ్మ


## బి.ఎన్. భాషితాలు

వాస్తుశిల్పి బి.ఎన్. రెడ్డి

### నీకు గిట్టనివాళ్ళెక్కువ

అయినచోట-కానిచోట
నోరు పారేసుకోవద్దు మిత్రమా!
నీ చుట్టూ నీ వాళ్ళు తక్కువ
నీవంటే గిట్టనివాళ్ళెక్కువ—





### జీవిత సత్యాలు

ఎంత సంపాదించినా ఒకనాడది వదిలి
వెళ్ళాల్సిందే
ఎంతకాలం కలిసివున్నా చివరకు విడిపోవల్సిందే.
ఎంతకాలం జీవించినా ఒకనాడు మృత్యువాత
పడాల్సిందే
నీవెంత పైకెళ్ళినా యీ జీవిత సత్యాలను
అనుభవించాల్సిందే—

### లోకం పోకడ

దానం చేస్తే గొప్ప కోసమంటారు
చేయకపోతే పిసినారంటారు
ముందు నుయ్యి వెనుక గొయ్యి
ఈ లోకం పోకడ - అర్థం కాదు



గారు.

"మనిషినేం కొరుక్కుతింటామా! గుణవంతుడు కావాలి. అలానే కనపడుతున్నాడు. సంసారం బాధ్యత ముందే నెత్తిన పడింది కదా! సంపాదన కోసం తాప్రతయం దానంతటదే వస్తుంది" అంది భారతి.

"అవున్లే! మా అత్తగారనేవారు మగవాడి అందం సంపాదనలోనూ, ఆడదాని అందం పనిపాటలలోనూ కనిపిస్తుందని."

"మరి నే వస్తా! పాలు కాచుకోవాలి. ఉత్తరం రాగానే కబురుచెయ్యి" అని వెళ్ళిపోయింది భారతి.

** ** **

చాలా రోజులు గడిచిపోయాయి. గంగమ్మగారు ఎదురుచూసిన కబురు రానే లేదు. ఒక రోజు రామబ్రహ్మం వచ్చాడు. పెళ్ళిచూపులు చూసి వెళ్ళినవారిది, ఇతనిది ఒక వూరే! యోగక్షేమాలయాక గంగమ్మగారు అడిగింది "అవధానిగారి అబ్బాయి నీకు తెలుసు కదూ! ఈ మధ్య స్వర్ణని చూసి వెళ్ళారు. మళ్ళీ కబురు చెప్పలేదు" అని.

"శ్రీనివాసరావా! ఆ అబ్బాయి పెళ్ళి కుదిరిపోయిందిగా - పై నెలే పెళ్ళి."

గంగమ్మగారు అవాక్కయిపోయింది. "అలాగా!" అంది.

"ఇక్కడి నుంచి రాగానే నేను కనుక్కొన్నాన్లే. ఆ అబ్బాయికి —

"పిల్ల నచ్చలేదంటావా!"

"అబ్బెబ్బె."

"కట్నం ఆశా!"

"ఛ..ఛ.."

"మరి - నిక్షేపంలాంటి కన్నెపిల్లను ఇచ్చి కాళ్ళు కడుగుతాం అంటే తలొంచుకు వక్కాపోయి వేరే సంబంధం కుదుర్చుకొన్నాడా! వాళ్ళేమంత గొప్పవాళ్ళా- ఆ పిల్ల అప్సరసా!" అంది గంగమ్మగారు.

"అసలు పాయింటు అది కాదు. పిల్లవాడి నెత్తిమీద సంసార భారం అంత వుందా! ఇద్దరు చెల్లెళ్ళకి పెళ్ళి చేయాలా, తమ్ముడిని చదివించాలా! రోగిష్టి తల్లికి సేవ చేయాలా! మన పిల్లేమో సన్నగా రివటలా వుంటాయిరి. గాఠాబంగా పెరిగినట్లు కనిపిస్తూనే వుండే! అడ్డెడు బియ్యం అత్తెసరు గిన్నె దింపగలదా! ఇల్లు-వాకిలి వూడ్చి, వంటా-వార్పు చేసి ఢక్కా మొక్కీలకి ఆగుతుందా! వంటి వెంట తయారయితే చూడు ఎంతపనో! అది సంశయం. అంచేత అతను వెనుకడుగు వేశాడు. లేకపోతే మన అమ్మాయి నచ్చకపోవడం ఏమిటి!

గంగమ్మగారు హమ్మయ్య అని ఊపిరి తీసుకొంది. "నిజమేరా రామబ్రహ్మం. నే నెంత మొత్తుకున్నా ఈ పిల్ల మెతుకు కొరికితేనా? బోర్నవిటా తాగి జాకెట్ బిగువైపోయిందంటుంది. ఎలాగో ఏమో అంది. రామబ్రహ్మం వెళ్ళిపోయాడు.

ఆ రోజు సాయంత్రం స్వర్ణ భారతి ఇంటికెళ్ళి వచ్చింది. పిల్లని చూడగానే గంగమ్మగారు లోపలికి వెళ్ళి పళ్ళెంలో నాలుగు సున్ని వుండలూ, జంతికలూ పేర్చుకొని వచ్చింది.

"ఎవరికే!" అంది స్వర్ణ ఇంగారుగా.

"నీ కేనే! రా తల్లీ తిను."

"బామ్మా! తాతయ్య పోవడం నా దురదృష్టం. లేకపోతే సగం తినేవాడు కదా!"

"ఛీ! ఏం మాటలు. ఇన్నాళ్ళు నీ వేళాకోళాలు, కబుర్లతో మాయచేశావే! తినమ్మా!"

"ఇప్పుడే! ఇప్పుడే కదే వాళ్ళింటో వెగోడీలు తిని వచ్చాను."

"తింటే ఏమ్మా! వయసులో వున్నవాళ్ళకి రాళ్ళు తిన్నా అరిగిపోతాయిట. మినపసున్ని అరగకపోతే ఎలా?

"నే ఛస్తే తినలేను. నాకు ఆకలి కాకుండా ఏమన్నా పెట్టావో- అదుగో ఆ అటక ఎక్కి కూర్చుంటాను. దిగనే దిగను."

"ఇలా మూడు రోజులకొకసారి తిండి తిని ములక్కాయలా తయారయావు. నీకు మూడు ముళ్ళు వేయడానికి ఎవరే ముందుకు వచ్చేది!"

"మూడు వేయకపోతే ఒకటే వేయమను. ముందుకు రాకపోతే వెనకే నిలబడమను. మొన్నేగా నన్ను సంతలో పెట్టావు"

"పెళ్ళిచూపులు సంతటే! నాడే నా కళ్ళు తెరిచాడు. సన్నగా వున్నావని చేసుకోను పొమ్మన్నాడే!"

"మరీ మంచిది. అందుకని ఇవన్నీ తిని లావవమంటావా? బామ్మా ఎందుకు దిగులు పడతావ్? ఈ మాటు పెళ్ళివాళ్ళు వచ్చే ముందు చెప్పు. ఆ నీళ్ళ తొట్లో కూర్చుంటా! మర్నాటికి ఉబ్బి ఇంత లావవుతా. సరేనా?" అని తోటలోకి పరిగెత్తింది స్వర్ణ.

* * * *

ఆ తరువాత పెళ్ళి సంబంధానికి మధ్యవర్తులెవరు వచ్చినా వివరాలన్నీ చెప్పి "పిల్ల కొంచెం సన్నం అని చెప్పండి" అనేది గంగమ్మగారు. ఏడాది దాటకుండానే స్వర్ణ పెళ్ళి జరిగిపోయింది. వెంటనే అతను స్వర్ణని బెంగుళూరు తీసుకువెళ్లి కాపురం పెట్టాడు. మరుసటి సంవత్సరం పురిటికి వచ్చేసరికి స్వర్ణని ఎవరూ గుర్తుపట్టలేకపోయారు. పూలగంపలా నిండుగావచ్చింది.పురుడు అయాక మళ్ళీ మామూలుగా సన్నబడుతుంది అనుకొన్నారు. బామ్మ పోషణలో ఏమ కాలంత కూడా తగ్గలేదు. పిల్లని తీసుకు బెంగుళూరు వెళ్ళింది స్వర్ణ.

* * * *

మూడేళ్ళ తరువాత స్వర్ణ మళ్ళీ వచ్చింది. బెంగుళూరులో స్వర్ణకి మరో పాప పుట్టింది. పిల్లలిద్దరూ కాస్త చేయి విడిచి ఆడుకోడంతో వెసులుబాటుగా వుంది. భారతి కూతురి పెళ్ళి. పనులు తక్కువ చేస్తూ, చుట్టాలతో కోతలు ఎక్కువ కోస్తూ పందిరంతా తిరుగుతూంది స్వర్ణ. గుమ్మటంలా వున్న బంతి దొర్లినట్లుగా అటూ ఇటూ తిరిగి పస్తువులందిస్తోంది. పసుపు కుంకుమ పళ్ళెం పట్టుకురమ్మని కేకేసింది భారతి. పన్నీరు బుడ్డి, గంధపు గిన్నె వెతికి అందులో పెట్టుకొని ప్రక్కావిడతో ఏదో మాట్లాడుతూ పందిట్లోకి వచ్చింది స్వర్ణ. ఎదురుగుండా ఒకాయన వచ్చి ఆ పళ్ళెం అంచుకి తగలబోయి నిలబడిపోయాడు. చురుకుగా



కళ్ళెత్తి చూసింది స్వర్ణ. ఎక్కడో చూసినట్లుగా వుందే ముఖం అనుకొంది. పళ్ళెం భారతి కందించి ఆ వ్యక్తి ఎవరై వుంటారా? అని వెనక్కి తిరిగి చూచింది. అతను లోపలికి వెళ్తున్నాడు. అత్తయ్యకి బంధువా ఇతను? పక్కన మంగ వుంది. అడిగింది - "ఆయన ఎవరే?" అని. మంగ నవ్వి-

"మీకు తెలియదా? రామ్రబహ్మం మామయ్య వాళ్ళ వూళ్ళో వుంటాడు. శ్రీనివాసు"

స్వర్ణ సంశయిస్తూ "పెళ్ళి అయిందా?"

"పెళ్ళేమిటి! తండ్రి కూడా అయ్యాడు"


స్వర్ణకి గుర్తు వచ్చింది. ఇదివరకు పెళ్ళి చూపులకి వచ్చి సన్నగా వున్నానని చేసుకోకుండా వెళ్ళిపోయాడు. స్వర్ణకి నవ్వు వచ్చింది. అతను మారలేదు. తను మారిపోయింది. అంచేత అతను గుర్తు పట్టలేదు.

"మంగా! వాళ్ళావిడ కూడా వచ్చిందటే!"

"ఆ! ఆ" అంది మంగ.

స్వర్ణ గుండె గతుక్కుమంది. తను లావయి పోయింది. వాళ్ళావిడ తనకంటే లావుగా వుందేమో! గంపెడు సంసారం. వంటా వార్పు సమర్థించాలి కదా? చెల్లెళ్ళకి పెళ్ళి చేశాడో లేదో- తమ్ముడి చదువు అయి పోయిందో, లేదో! శ్రీనివాసు భార్యని చూడాలనే ఆత్రం పెరిగిపోయింది స్వర్ణకి.

"మంగా! వాళ్ళావిణ్ణి చూపించవే!" అంది. మంగ




ఒకసారి పందిరంతా కళ్ళతో గాలించి- "అదుగో, ఆ మూల కుర్చీ మీద కూర్చుంది. పసి పిల్లాణ్ణి ఒళ్ళో పెట్టుకుంది. ఆవిడే!" అంది.

స్వర్ణ అటు చూచింది. అక్కడ సన్నగా, వాసపు బద్దలాటి చేతులున్నావిడ పిల్లాణ్ణి ఒళ్ళో పెట్టుకు కూర్చుంది, స్వర్ణ ఏ మాత్రం నమ్మలా.

"ఏ ముఖం. ఆ సన్నపాటి ఆవిడ ఆయన పెళ్ళాం ఏమిటి?" అంది.

"అవునే! పాపం పెళ్ళికి బొద్దుగా గుమ్మడి పండులా, దబ్బ పండు ఛాయతో వుండేది. పెళ్ళి అయిన మూడు నెలలకే ఇలా అయిపోయిందే పాపం" అంది మంగ.

స్వర్ణ గలగలా నవ్వింది. ఆ నవ్వు వెనక శ్రీనివాస రావు పట్ల ఎనలేని జాలి వుంది.

"ఎందుకే అలా నవ్వుతున్నావ్?" అంది మంగ.

"బ్రహ్మ దేముణ్ణి అందుకే అంటారే అందరూ"

"ఏం? ఆయనేం చేశాడు! ఇంతకీ ఈవిడ వివరాలు నీ కెందుకే?"

"బ్రహ్మదేముడు అడిగింది ఎవరికీ ఇయ్యడు కదా శ్రీనివాసరావు నన్ను చూడడానికివచ్చి 'ఈ అమ్మాయి సన్నగా వుంది. మా ఇంట్లో వంటా వార్పు చేయలేదు' అని వెళ్ళిపోయాడే! పెళ్లి అయ్యాక నేనిలా లావయ్యాను. పని పాటలకి తట్టుకొంటుందని లావుపాటి పిల్లని చేసుకొంటే ఆవిడ చూడు పెన్సిలులా ఎలా వుందో!"

"అదా సంగతి!" అని మంగ విరగబడి నవ్వింది.

13-2-88 విడుదల

Made for each other



సూర్యదేవర రామ్ మోహన్ రావు

మేడ్ ఫర్ ఈచ్ అదర్

డైరెక్ట్ నవల

మగాడు వ్యభిచరించడం పాపం కాదన్న
అతడూ, చెడిపోయిన మగాణ్ణి
దూరం వుంచాలన్న ఆమె శోభనం నాటి
రాత్రి విడిపోయి పాతికేళ్ళ తర్వాత
ఒకరి అవసరం మరొకరికి కలిగితే...!
ఆ బంధానికి అనుబంధాలకీ
మధ్య ప్రజ్వరిల్లిన సంఘర్షణ

పోల్కంపల్లి శాంతాదేవి

పెళ్ళిమంటలు

లక్షలాది పాఠకులు మెచ్చిన స్వాతి సీరియల్

శ్రీ శ్రీనివాస పబ్లిషింగ్ హౌస్
ఏ.టి. అగ్రహారం * గుంటూరు-522004.